మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

ఆదివారం SUNDAY 1.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 176 ‖ వెల (Price) రూ.8.00


- చైనాలో 1000 టన్నుల బంగారు గని
- బంగ్లాదేశ్‌లో 3 ఆలయాలు ధ్వంసం
- రణరంగాన్ని వీడుతున్న ఉక్రెయిన్ సైనికులు
- 1200 మంది హెల్త్ అసిస్టెంట్ల భర్తీ రద్దు
- తమిళ నాడులో 'ఫెంగల్' బీభత్సం

... లోపలి పేజీల్లో



### పులి దాడిలో రైతుకు తీవ్ర గాయాలు › 3

కర్రతో పులిని తరిమి భర్తను కాపాడుకున్న భార్య




ఆదివారం, సూర్యోదయం: 6-30, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం తిథి: అమావాస్య పగలు 11-51 వరకు. నక్షత్రం: అనురాధ పగలు 2-23 వరకు. వర్జ్యం: రాత్రి 8-19 నుంచి రాత్రి 10-01 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-15 నుంచి సాయంత్రం 5-39 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-10 నుంచి సాయంత్రం 4-54 వరకు. అమృతకాలం: లేదు.




› 7

ఏడాది బర్బాది



# రైతుల పాలిట భయం హస్తం

## సాగును ఆగం చేసిన కాంగ్రెస్ పాలన

### రైతుబంధు రాదు, మద్దతు ధర లేదు.. విత్తనాలకు వెతలు, కరెంటు కోతలు

### అన్నదాతల ఆందోళనలు, ఆత్మహత్యలు.. 11నెలల్లో 347 మంది రైతుల బలవన్మరణం

**సాగులో నిన్నమొన్నటి వరకు దేశంతోనే పోటీపడిన తెలంగాణ నేడు బేల చూపులు చూస్తున్నది. రైతాంగాన్ని నిలువునా ముంచిన కాంగ్రెస్ సర్కార్ అన్నదాతను ఆగం చేసి వదిలింది. కేసీఆర్ సంక్షేమ పథకాలకు పాతరేసిన రేవంత్ ప్రభుత్వం రైతును నిండా ముంచింది. గత 11 నెలల్లో ఏకంగా 347 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారంటే రాష్ట్రంలో పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్ హయాంలో పసిడి పంటలు పండిన తెలంగాణలో నేడు భూములు పడావు పడుతున్నాయి. పదేండ్ల క్రితం నాటి పరిస్థితులు మళ్లీ తాండవిస్తున్నాయి.**

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఏడాది క్రితం వరకు తెలంగాణ రాష్ట్రం రైతులకు స్వర్గధామం. ఎరువులు, విత్తనాలు దొరుకతయో లేదో అనే టెన్షన్ లేదు. పంట పెట్టుబడికి పైసలెట్లా అనే ఆందోళన లేదు. పండించిన పంట అమ్ముడుపోతదో లేదో అనే చింతలేదు. అన్నీ కేసీఆర్ ప్రభుత్వమే చూసుకుంటుందనే భరోసా రైతుల్లో ఉండేది. ఇలా రైతుల నమ్మకాన్ని నిలబెడుతూ కేసీఆర్ సర్కారు సాగులో సాయం చేస్తూ మద్దతు ధరకు పంటను కొనుగోలు చేసేది. దీంతో రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పసిడి పంటలు పండించారు. దేశ వ్యవసాయంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వ రూపంలో అన్నదాతలపై పిడుగు పడింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన రైతులను ఆగం చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ఎదుర్కొన్న కష్టాలు, కన్నీళ్లు మళ్లీ రైతుల జీవితాలను వెంటాడుతున్నాయి. రైతుబంధు ఎగ్గొట్టారు, ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూ లైన్లు, పోలీస్ పహారాలు › 6వ పేజీలో

# భూములు ఇవ్వాల్సిందే

## అభివృద్ధి జరగాలంటే రైతులు కొంత నష్టపోవాల్సిందే

## లగచర్లలో భూ సేకరణ ఆగదు.. ఎకరాకు 20 లక్షలిస్త

**మన జిల్లానే మాదిగోళ్ల జిల్లా.. కొట్టుర్రి గట్టిగ**

'ఈ జిల్లాకు నిధులు ఇచ్చేందుకు మంత్రులంతా సంతకం పెట్టే ముందు మన సప్పట్లు వాళ్లకు వినిపించాలె. కొట్టుండ్రి చప్పట్లు బాగా. మీ సప్పట్లే వాళ్లకు విజ్ఞప్తులు. డప్పు సప్పుడు గట్టిగా వినిపించాలె. మన జిల్లానే మాదిగోళ్ల జిల్లానయా.. కొట్టుర్రి గట్టిగ'

**-సీఎం రేవంత్**



- పది ఎక్కువ తీస్కొని పక్కకుపోయి భూములు కొనుక్కోండి
- 3 లక్షల ఎకరాలల్ల 1300 ఎకరాలు తీసుకుంటే తప్పేంది?
- మాయ మాటలు నమ్మితే అనవసరంగా జైలు పాలైతరు
- మీవాళ్లు జైల్లో ఉన్నా ఏం చేయలేను.. నా మీదే కేసులున్నయ్
- అడ్డుకునోళ్లను తొక్కుకుంట పాలమూరుకు నిధులు తెస్త
- పాలమూరు రైతు పండుగలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సీఎం సభలో కుర్చీల కోసం ఎమ్మెల్యేల వెతుకులాట

మహబూబ్‌నగర్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అభివృద్ధి జరగాలంటే రైతులు కొంత నష్టపోవాల్సిందేని, భూమితో మనకు ఎంతో అనుబంధం ఉన్నా, అభివృద్ధి కోసం భూ సేకరణ తప్పదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరాఖండిగా చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవసరమైతే ఎకరాకు రూ.10 లక్షలు కాకుండా రూ.20 లక్షల నష్టపరిహారం ఇచ్చయినా భూమి సేకరించి పరిశ్రమలు పెట్టాలని తాను ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 'ఇయ్యాల మీరు అండగా నిలబడితే రూ.పది ఎక్కువైనా ఇచ్చే శక్తి నా దగ్గర ఉన్నది.. నేను సంతకం పెడితే పది లక్షలు కాదు.. ఎకరాకు 20 లక్షలు ఇచ్చే శక్తి నాకున్నది.. తీసుకోండి 20 లక్షలు.. ఇచ్చే బాధ్యత నాది. ఇంటికి పైసలు తెచ్చిచ్చే బాధ్యత కూడా మాదే. మీ ఇంట్లో చదువుకున్నోళ్లకు, చదువుకోనోళ్లకు ఉద్యోగాలిచ్చే బాధ్యత నాది. అభివృద్ధిని అడ్డుకోకండి. మాయ మాటలు వినకండి. వాళ్ల ఉచ్చులో పడకండి. ఒకవేళ ఉచ్చులో పడి జైళ్లకు › 6వ పేజీలో




# లగచర్ల, పోలేపల్లిలో పారిశ్రామికవాడ

### భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల

### లగచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లిలో 71.39 ఎకరాల సేకరణ

### 60 రోజుల్లో అభ్యంతరాలకు చాన్స్

### ప్రభుత్వం చకచకా అడుగులు

హైదరాబాద్, నవంబర్ 30(నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లి గ్రామాల పరిధిలో బహుళార్థ సాధక పారిశ్రామికవాడ ఏర్పాటుకు ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఈ మేరకు భూసేకరణ కోసం శనివారం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. లగచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లిలో 71.39 ఎకరాల భూమిని సేకరించేందుకు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీచేశారు. భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పన చట్టం కింద భూసేకరణ చేపట్టనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పారిశ్రామికవాడ ఏర్పాటుకు గుర్తించిన భూములను ముందస్తు అనుమతి లేకుండా క్రయవిక్రయాలు చేయరాదని, ఆయా భూములపై రుణాలు కల్పించరాదని, ఎటువంటి లావాదేవీలు జరపరాదని నోటిఫికేషన్‌లో ప్రభుత్వం స్పష్టంచేసింది. భూములు కోల్పోతున్నవారు › 6వ పేజీలో

# మొండిచెయ్యి చూపి పండుగనా?



- రైతు పండుగ పేరిట రేవంత్‌రెడ్డి మోసం
- పాలమూరు సభ సాక్షిగా పచ్చి అబద్ధాలు
- కేసీఆర్‌కు వెయ్యెకరాల ఫాంహౌస్ ఉన్నట్టు నిరూపిస్తవా? లేక రాజీనామా చేస్తవా?
- కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలన అసలు రంగును అసెంబ్లీలో బయట పెడుతం
- సమయమిచ్చే దమ్మున్నదా? : హరీశ్ సవాల్

పాలమూరుకు ఏం చేసినవు? ప్రశ్నించే హక్కు నీకెక్కడిది? కాంగ్రెస్ పాలనలో వలసలు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆరేనన్న విషయం గుర్తుపెట్టుకో.. మీ పాలనలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్ట్‌లుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే.. **- హరీశ్‌రావు**

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): రైతు పండుగ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేశారని, ముఖ్యమంత్రి సహా మంత్రులు ఎంత సొంతడబ్బా కొట్టుకుంటూ మొత్తుకున్నా దండుగే అయ్యిందని, ఆడంబరంగా నిర్వహించిన కార్యక్రమం యావత్ తెలంగాణ రైతాంగాన్ని ఊసూరుమనిపించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవాచేశారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రైతులందరికీ రుణమాఫీ, రెండు పంటలకు సంబంధించి ఎకరాకు రూ.15 వేల చొప్పున ప్రకటిస్తారనుకుంటే మొండిచెయ్యి చూపారని, › 5వ పేజీలో

› 6 **అది రైతు పండుగ కాదు బెదిరింపు సభ**



- మీరు భూములు ఇవ్వకున్నా నేను గుంజుకుంటానని బెదిరించినట్టుంది
- రేవంత్‌కు పాలమూరుపై ధ్యాసనే లేదు
- ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనింద
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



# అక్రమాస్తులు 190 కోట్లు

- ఇరిగేషన్ ఏఈఈ అవినీతి లెక్క
- మేలో ఏసీబీకి చిక్కిన నికేశ్ › 5
- లోతుగా అధికారుల దర్యాప్తు
- కీలక పత్రాలు, బంగారం స్వాధీనం



### డైనింగ్ హాలా.. డస్ట్‌బినా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ శనివారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలోని ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. డైనింగ్ హాల్‌లో రెండ్రోజులుగా ఉంచిన వ్యర్థపదార్థాలను చూసి నివ్వెరపోయారు. దుర్వాసన వస్తున్నా పట్టించుకోని ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ ఇంట్లోనూ ఇట్లనే ఉంచుకుంటరా? అని ప్రశ్నించారు. విద్యార్థినులు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌తో కలిసి అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) తీసుకున్నారు. సమస్యలపై విద్యార్థినులతో మాట్లాడారు. ఆరోగ్యంపై ఆరా తీశారు. 'మేమున్నాం.. అధైర్య పడొద్దు' అని భరోసా ఇచ్చారు.



# అమెరికాలో ఖమ్మం విద్యార్థి హత్య

- దుండగుల కాల్పుల్లో దుర్మరణం
- ఐదునెలల క్రితమే ఉన్నత చదువు
- కోసం వెళ్లిన సాయితేజ › 10
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

# విద్యార్థులు చస్తున్నా పట్టదా?

- దమ్ముంటే గురుకులాలపై చర్చకు రండి
- నేను ఏ విచారణకైనా సిద్ధం.. తప్పు చేసినట్టు తేలితే ఉరికంబం ఎక్కేందుకైనా రెడీ
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సవాల్
- గురుకులాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్
- అమ్మాయిలపై కొండా మురళి దారుణాలు
- అందుకు వరంగల్ గెస్ట్‌హౌస్‌లే సాక్ష్యం
- 'కొండా'కు నాటి ఎస్పీ కౌన్సెలింగ్: ప్రవీణ్

### మీకు చేతకాకుంటే విద్యాశాఖను బీఆర్ఎస్‌కు అప్పగించండి: ఆర్ఎస్పీ




గురుకులాల కోసం హెల్ప్‌లైన్ 8522044336

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఏడాది నుంచి తెలంగాణలో విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖలకు మంత్రులు లేరని, విద్యార్థులు చస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాలపై రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని, ఆరు నెలల నుంచి విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు చెల్లించడం లేదని, కేసీఆర్ హయాంలో ఆదర్శంగా నిలిచిన గురుకుల విద్యావ్యవస్థ నేడు కుప్పకూలిందని వాపోయారు. రాబోయే 50 ఏండ్ల తర్వాత తెలంగాణ ఎలా › 2వ పేజీలో


| | Ex Farm Live Bird (kg) | Dressed with Skin (kg) |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 82 | 95 | 170 |
| | Retail Live Bird (kg) | Skin Less (kg) |
| | 117 | 193 |

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE · Vencobb CHICKEN · Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates · Conditions Apply · Issued in the interest of consumers


# టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



- కొత్త చైర్మన్ నియామకానికి గవర్నర్ ఆమోదం › 3
- రేపటితో ముగియనున్న మహేందర్‌రెడ్డి పదవీకాలం
- ఐదున్నరేండ్లు చైర్మన్‌గా కొనసాగనున్న వెంకటేశం

# ధరణిలో మార్పులకు మోకాలడ్డేదెవరు?

- కీలక అధికారిపైనే రెవెన్యూ సిబ్బంది ఆరోపణలు
- మొదటి నుంచీ అడ్డం పడుతున్నారని మండిపాటు
- దరఖాస్తుల పెండింగ్‌కూ కారణమంటున్న సిబ్బంది
- నిబంధనల పేరుతో బదిలీని అడ్డుకుంటున్న అధికారి
- నేటి నుంచి ధరణి పోర్టల్ నిర్వహణ ఎన్ఐసీ చేతికి

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): ధరణి పోర్టల్‌లో గుట్టలుగా పేరుకుపోతున్న పెండింగ్ సమస్యలు పరిష్కారం కాకపోవడానికి ఒక ఉన్నతాధికారి అనుసరిస్తున్న వైఖరే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొదటినుంచీ ఆయన ధరణిలో మార్పులకు › 10వ పేజీలో




PES UNIVERSITY ADMISSIONS 2025

ENGINEERING
B.Tech (CSE, CSE-AI&ML, ECE, Mech, EEE, & BT)
M.Tech

MEDICINE
MBBS

COMMERCE
B.Com (Day/Evening) / B.Com (Hons.) with ACCA / B.Com (Hons.) with CMA

LAW
BBA, LLB (Hons.) / BA, LLB (Hons.)

PERFORMING ARTS
BA (Hons.)

PHARMACY
B.Pharm / M.Pharm / Pharm.D

DESIGN
Bachelor of Design

RESEARCH
Ph.D / M.Tech by Research

PSYCHOLOGY
B.Sc (Hons.) / M.Sc.

MANAGEMENT
MBA / BBA (Hons.) in Business Analytics / BBA - General / Sports Management / Hospitality & Event Management

COMPUTER APPLICATIONS
BCA / MCA

ARCHITECTURE
B.Arch

NURSING
B.Sc (Bachelor of Science)

ECONOMICS
B.Sc (Hons.)

ALLIED HEALTH SCIENCES
B.Sc. (Hons) in Cardiac Care / Anaesthesia & OT / Medical Radiology & Imaging / Dialysis Therapy / Emergency / Medical Lab / Medical Science

PHYSIOTHERAPY
Bachelor of Physiotherapy (BPT)

NEW PROGRAMS
B.Sc (Hons) Journalism and Mass Communication
B.A (Hons) Liberal Arts
M.A in Public Policy

PESU will use only JEE Main and KCET scores from 2025 for B.Tech

JEE MAIN KCET

Note: PESSAT will not be applicable for B.Tech Admission 2025

REGISTER TODAY
admissions.pes.edu

#1 UNIVERSITY IN KARNATAKA
New Universities Under 5 Years, KSURF 2019

PESU SCHOLARSHIPS
₹75+ Crore merit scholarships given till date
pes.edu/scholarships

FLEXIBLE CURRICULUM
B.Tech Major/Minor & M.Tech Switch Program
pes.edu/btech

RESEARCH DRIVEN LEARNING
pes.edu/research

INTERNATIONAL INTERNSHIPS
pes.edu/summer

Some leading companies our students are placed at include: Adobe, Amazon, Apple, Netflix, Facebook, Google, Goldman Sachs, Mercedes Benz, Microsoft, Morgan Stanley...

PES UNIVERSITY · A+ NAAC

8010 297 297 admissions@pes.edu
100 Feet Ring Road, BSK III Stage
Bengaluru 560085